ప్రజాశక్తి

గురువారం 31 ఆగస్టు 2023

12 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి



మొదటి పేజీ తరువాయి..

20 ఏళ్లుగా అవే కథలా..

ట్రస్ట్ (విపిటి) అనుమతితో 2002లో విసిటిపిఎల్ ఏర్పాటు చేయబడింది. అప్పటి వరకూ ఫిషింగ్ హార్బర్‌లో ఇప్పుడున్న విసిటిపిఎల్ స్థలం అంతటా మత్స్యకారులు వేటకు నిత్యం వెళ్లి మత్స్య సంపదను వేటాడి తెచ్చుకుని జీవనం సాగించేవారు. 766 కుటుంబాలు ఇలా ఈ ప్రాంతంపైనే అప్పట్లో ఆధారపడి వేటకెళ్లి వస్తుండేవి. విసిటిపిఎల్ రాకతో వీరి వేట నిలిచిపోయింది. వీరికి పరిహారంగా ఒక్కొక్కరికీ రూ.లక్ష, 60 గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వడానికి నాడు విసిటిపిఎల్ హామీ ఇచ్చింది. మత్స్యకారులు ఈ హామీతో సంతృప్తి చెందారు. అలాగే ఈ 766 కుటుంబాల్లో అర్హులుంటే ఉద్యోగాలూ ఇస్తానని సదరు సంస్థ పేర్కొంది. కానీ ఇప్పటివరకూ అవేవీ పూర్తిగా అమలు కాలేదు. రూ.25 వేలు మినహా ఈ కుటుంబాలకు అదనంగా ఏ సాయమూ అందలేదు. పోర్టు యాజమాన్యం మధ్యవర్తిత్వంతో ఇప్పటివరకూ 13 దఫాలు చర్చలు జరిగాయి. ఎప్పుడూ ఏదో ఒకటి చెప్పి ప్రైవేట్ టర్మినల్ యాజమాన్యం వాయిదాలతో తప్పించుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో వందల సంఖ్యలో మత్స్యకార కుటుంబాలు ఏకమై విసిటిపిఎల్ యాజమాన్యంపై తిరుగుబాటుకు సిద్ధమయ్యాయి. ఇళ్ల కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలంటూ పోర్టు, విసిటిపిఎల్ చెబుతున్నాయి. నిబంధనలతో పలువురిని తొలగించే అవకాశం ఉన్నందున అక్కడకి తాము వెళ్లబోమని మత్స్యకారులు తెగేసిచెబుతున్నారు. 60 గజాలు ఇవ్వలేనప్పుడు 48 గజాలు ఇవ్వాలని కోరుతున్నారు. నాటి ఒప్పందానికే కట్టుబడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయినప్పటికీ ఈ ప్రైవేట్ యాజమాన్యం మొండికేస్తోంది. ఈ క్రమంలో వేటకెళ్లే తీరప్రాంతం అంతా తాము కోల్పోయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదంటూ మత్స్యకారులు ఆవేదనకు గురౌతున్నారు.

ఉద్యాన రైతుకు మౌలిక సదుపాయాలు

మూడు యూనిట్లకు రూ.15.75 లక్షలు రాయితీ కింద ఉద్యానశాఖ చెల్లించనుంది. రిటైల్ మార్కెట్‌లో వ్యక్తిగతంగానూ, ఉమ్మడిగానూ షాపులు నిర్వహించుకొనే అవకాశముంది. ఫంక్షనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద 15 యూనిట్లకు రూ.90 లక్షలు సమకూర్చనుంది. పంట సేకరణ కేంద్రాలుగా ఇవి పనిచేయనున్నాయి. 15 లక్షల యూనిట్ విలువలో ఆరు లక్షలు చొప్పున ఉద్యానశాఖ లబ్ధిదారులకు రాయితీ కింద ఇవ్వనుంది. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచేందుకు ఎంఐడిహెచ్ కింద రైతులకు రాయితీ కల్పిస్తోంది.

సిపిఎం సమరభేరి ప్రారంభం

దేశ సోదరీమణుల సంతోషం, ఆరోగ్యమే ముఖ్యమని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వాస్తవానికి బిజెపి అధికారం చేపట్టాక సోదరీమణులకు సంతోషం, ఆరోగ్యం ఎక్కడ మిగిల్చారని జగ్గునాయుడు ప్రశ్నించారు. మోడీ ప్రధాని అయ్యే నాటికి 14 కేజీల గ్యాస్ బండ ధర రూ.450 అని, దానిని రూ.1150కి పెంచేశారని తెలిపారు. లీటరు పెట్రోలు, డీజిల్ ధరలు నాడు రూ.40 -50 మధ్య ఉండగా నేడు అవి రూ.110కి చేరాయన్నారు. నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయని తెలిపారు. కర్రను ఎర్రగా కాల్చి ఒంటినిండా వాతలు పెట్టి, వాటిపై ఆయింట్‌మెంట్ పూసినట్టు మోడీ పాలన ఉందన్నారు. సిలిండరు మీద రూ.700 పెనుభారం వేసి రూ 200 తగ్గించి మహిళల సంతోషం, ఆరోగ్యం గురించి మాట్లాడటం మోసకారి చర్యని పేర్కొన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల అసలు ధర కన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న పన్నులే అధికమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు పెంచి కేంద్రంతో కలిసి ప్రజలపై భారం మోపడంపై మండిపడ్డారు. సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం పెట్రోలు ఉత్పత్తులపై పన్నుల భారం తగ్గించి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఎందుకు పన్నులు తగ్గించుకోకూడదని, ధరల నియంత్రణకు కేంద్రంతో ఎందుకు పోరాడదని జగ్గునాయుడు ప్రశ్నించారు. భారాలను తగ్గించకుంటే ప్రజలే రానున్నకాలంలో తగిన శాస్తి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, జోన్ నాయకులు ఎల్.కృష్ణ, ఎం.గణేష్, హెచ్.చిరంజీవి, యువజన నాయకులు కుమార్ రాజు, జగదీష్, సురేష్, మహేంద్ర, సంతోష్, తులసి పాల్గొన్నారు.

అత్యాచార నిందితున్ని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నగరంలోని రెడ్డి కంచరపాలెంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షులు బి.పద్మ డిమాండ్ చేశారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన ఆందోళనలో ఆమె మాట్లాడుతూ పోలిరెడ్డి అనే వ్యక్తి నాలుగు రోజులు పాటు తన ఇంట్లోనే బాలికను బంధించి అత్యాచారం చేశాడని తెలిపారు. ఆయన కొంతకాలంగా ఆటలు, పాటల పేరుతో పిల్లలను తన ఇంటికి రప్పించడం, చాక్లెట్స్ ఇచ్చి, ఉయ్యాల కట్టి ఆడించడం చేస్తూ అందరినీ ఆకర్షించేవాడన్నారు. ఈ క్రమంలోనే మైనర్ బాలిక బంగారు భవిష్యత్తును నాశనం చేశాడని మండిపడ్డారు. బాధిత బాలిక తల్లిదండ్రులు కడు పేదవారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవల నగరంలో ఇటువంటి దారుణాలు విపరీతంగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఆర్.వరలక్ష్మి, కె.మణి, ఎ.పుష్పాంజలి సాహు, ఆర్.విమల, ఎం.నిర్మల, కె.సంతోషం పాల్గొన్నారు.

అధ్యయన యాత్రను బహిష్కరించిన జనసేన కార్పొరేటర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కార్పొరేటర్ల అధ్యయన యాత్ర పేరుతో జరగనున్న విహారయాత్రను 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ బహిష్కరించారు. ఈ మేరకు ఆయన బుధవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని కలిసి యాత్ర ఖర్చుతో నగరంలోని పలు వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రం అందించారు.

బెంగాల్ యువతి మృతి కేసులో లోతుగా దర్యాప్తు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పశ్చిమ బెంగాల్‌కి చెందిన యువతి రితి సాహా మృతి కేసులో లోతైన దర్యాప్తు జరుగుతోంది. ఆ అమ్మాయి బైజూస్-ఆకాష్ వారి శిక్షణా కేంద్రం 'అచీవర్స్ జూనియర్ కాలేజీ'లో ఇంటర్మీడియట్ చదువుతూ, నీట్ కోచింగ్ తీసుకుంటూ సాధన-2 హాస్టల్ టెర్రస్ మీద నుంచి ఈ నెల 14న కిందపడి చనిపోయిన ఘటనపై ఇప్పటికీ సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ సంఘటనకు సంబంధించి మృతురాలి తండ్రి వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని విచారణ చేపట్టాలని కోరిన విషయం తెలిసినదే. ఈ క్రమంలో కొల్‌కతా నుంచి ఆరుగురు సభ్యుల పోలీసు అధికారుల బృందం మృతురాలి తండ్రి, కమిషన్ అధికారులతో కలిసి విశాఖకు చేరుకుని బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు మృతురాలు చనిపోయిన సాధన హాస్టల్, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా విచారణ చేపట్టారు. ఈ విచారణలో నాలుగో పట్టణ సిఐ, ఎస్ఐ, ఈస్ట్ ఎసిపి తదితరులు పాల్గొన్నారు.



దర్యాప్తు జరుపుతున్న పశ్చిమ బెంగాల్ పోలీసుల బృందం

ఉక్కు పరిరక్షణ దీక్షల్లో మహిళలు



దీక్ష చేపట్టిన ఐద్వా కార్యకర్తలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ రంగ సంస్థలు దేశానికి పట్టుగొమ్మలని, అటువంటి వాటిని ప్రైవేటీకరణ చేస్తే ఉన్న ఉపాధి అవకాశాలు కోల్పోవడంతో పాటు కొత్తగా ఉపాధి లభించదని ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షులు బి.పద్మ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు బుధవారానికి 879వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఐద్వా నాయకులు, మహిళలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రంగం ఉంటే మహిళలకు ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. ప్రైవేటీకరణ జరిగితే ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్ ఉండదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి ఉందని, అటువంటి కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడం సరికాదని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దాదాపు రెండు సంవత్సరాలుగా ఉద్యమం సాగుతున్నా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మారమన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చవలసిన అవసరం ఉందన్నారు. ఉక్కు పోరాటంలో అందరూ పాల్గొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఆర్.వరలక్ష్మి, కె.మణి, ఆర్.విమల, ఎం.నిర్మల, కె.సంతోష్, ఎ.పుష్పాంజలి సాహు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న సాంబమూర్తి

కవి సాంబమూర్తికి గిడుగు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - విశాఖపట్నం : గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్, శంకర్ వేదిక సంయుక్తంగా గిడుగు జాతీయ పురస్కారాన్ని విశాఖ కవి చెల్లూరు సాంబమూర్తికి అందజేశాయి. ఆయన కవితా సంపుటి 'మనో దర్పణం' పుస్తకానికి ఈ అవార్డు లభించింది. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన భారీ సభలో మంగళవారం ఈ అవార్డును కమిటీవారు అందజేశారు.

'ఇప్పుడే పెళ్లి వద్దు.. చదువే కావాలి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన ఇప్పుడే పెళ్లి వద్దు చదువే కావాలి పోస్టర్‌ను బుధవారం ఎయు సోషల్ వర్క్ విభాగంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, సోషల్ వర్క్ హెడ్ డాక్టర్ హరనాథ్ ఆవిష్కరించారు.

వైఎస్ఆర్ వర్ధంతిని అన్నిచోట్లా నిర్వహించండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జిల్లాలోని అన్నిచోట్లా నిర్వహించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులుకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ప్రజాశక్తి
గురువారం 31 ఆగస్టు 2023
12 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

మత్స్యకారుల పొట్టగొట్టి.. ఒప్పందాన్ని ఉల్లంఘించి..

20 ఏళ్లుగా అవే కథలా..

◆ విసిటిపిఎల్ నిర్వాసితుల గోడు పట్టని సర్కారు ◆ ఆందోళన బాటలో బాధితులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఒకటీ, రెండూ కాదు.. ఏకంగా 20 ఏళ్ల నుంచీ అవే కహానీలను పోర్టు అధికారులు, ప్రభుత్వాలు విసిటిపిఎల్ బాధిత మత్స్యకారులకు చెబుతూ వస్తున్నాయి. 13 సార్లు చర్చలు జరిగినా మత్స్యకారులకు ఎలాంటి భరోసా దక్కలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవొచ్చు. వాస్తవానికి 2002లో సముద్రంపై వేటాడే హక్కును కోల్పోయే పరిస్థితిని విశాఖ కంటైనర్ టర్మినల్ ప్రైవేటు లిమిటెడ్ (విసిటిపిఎల్) సృష్టించింది. వేటకు వెళ్లే భూ బాగాన్ని కోల్పోయిన మత్స్యకారులకు భూమి, ఇల్లు, రూ.లక్ష ఇస్తానని హామీ ఇచ్చిన విసిటిపిఎల్ నేటికీ అమలు చేయకుండా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ వస్తోంది. అయినప్పటికీ సదరు సంస్థపై ప్రభుత్వం, వైజాగ్ పోర్టు ఉదాసీనత కొనసాగుతూనే ఉంది. చర్చల పేరుతో కాలయాపన చేస్తూ సమస్యనే చూడడం లేదంటూ మత్స్యకారులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే వారు మంగళవారం ఫిషింగ్ హార్బర్ విసిటిపిఎల్ గేటు వద్దకు వందల సంఖ్యలో చేరి ఆందోళన చేపట్టారు. పిల్లా, పాపలు, కుటుంబాలతో కదిలొచ్చి తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం కదిలి వచ్చే వరకూ విశ్రమించేది లేదని ఆందోళన కొనసాగించారు. ఈ నేపథ్యంలో వైజాగ్ పోర్టు ఛైర్మన్ అంగముత్తు నేతృత్వంలో విసిటిపిఎల్ యాజమాన్యం, విపిటి సెక్రటరీ వేణుగోపాల్, ట్రాఫిక్ మేనేజర్, డిసిపి క్రైం ఆనంద్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం వరకూ పోర్టులో చర్చలు జరిపారు. పది రోజులు సమయం కావాలని మత్స్యకారులకు తెలిపినట్లు సమాచారం.



కంటైనర్ టర్మినల్ గేటు వద్ద ఆందోళనకు దిగిన వందలాది మంది మత్స్యకారులు (ఫైల్‌ఫొటో)

మత్స్యకార చట్టాలకు తూట్లు

వైజాగ్ పోర్టు మిగతా 2లో..

ఉద్యాన రైతుకు మౌలిక సదుపాయాలు

◆ రూ.కోటీ 81 లక్షలు మంజూరు

◆ మరి కొద్ది రోజుల్లో అర్హుల గుర్తింపు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉద్యాన పంట రైతును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం జాతీయ సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకం (ఎంఐడిహెచ్) కింద జిల్లాకు రూ.కోటీ 81 లక్షలు మంజూరు చేసింది. 37 యూనిట్లలో రెండు వ్యక్తిగత పథకాలుకాగా, 35 ఉమ్మడి సంఘాల ద్వారా పథకాలు అమలు చేయాల్సివుంది. పండ్లు, కూరగాయలు, పుట్టగొడుగులు, పూలు, కొబ్బరి, మామిడి, జీడి తదితర పంటలకు రైతు ఆసక్తి చూపించేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యాలకు లోబడి ఎస్‌సి, ఎస్‌టి, ఇతర కులాల ఉద్యాన పంటల రైతులను అధికారులు గుర్తించనున్నారు. 37 యూనిట్లకు 1,81,25,000 రూపాయలను ఉద్యానశాఖ సబ్సిడీ కింద రైతులకు ఇవ్వనుంది. యూనిట్ స్వభావం, దాని విలువను బట్టి సబ్సిడీలు మారనున్నాయి. 37 యూనిట్ల విలువ ఐదు కోట్ల రూపాయల్లో ఉద్యానశాఖ రూ.1.85 కోట్లు సబ్సిడీ కింద ఇవ్వనుంది. పంట సేకరణ, గ్రేడింగ్ చేసుకొనే పథకాలకు రైతులు వ్యక్తిగతంగా దరఖాస్తులు చేసుకోవాల్సివుంది.

11 ప్యాక్‌హౌస్‌ల కోసం రూ.22 లక్షలు, ఆరు శీతల గదులకు రాయితీ కింద రూ.31.50 లక్షలను ఉద్యానశాఖ రైతుకు ఇవ్వనుంది. కొద్ది రోజుల్లో రైతులతో ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయనున్నారు. పంట శుభ్రం చేసుకోవడానికి, నిల్వకు, అమ్ముకోవడానికి దోహదపడేలా శీతల గదులు తయారుచేయనున్నారు. ప్రతి శీతల గదీ దాదాపు పది మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి వుంటుంది. రిటైల్ మార్కెట్‌లో పంటలు విక్రయించుకొనేందుకు మిగతా 2లో..

ఎంఐడిహెచ్ అమలుకు ప్రణాళిక



ఎంఐడిహెచ్ కింద లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు రైతు భరోసా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటుచేయనున్నాం. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నాం. ఈ ఏడాది ప్రభుత్వం విధించిన లక్ష్యం ప్రకారం కింది స్థాయిలో పథకాలు పక్కాగా అమలు జరిగేలా ప్రణాళిక తయారుచేశాం. పథకం అమలుకు ఉద్యాన శాఖ అధికారులతో ఇప్పటికే సమావేశం నిర్వహించాం.

జి.ప్రభాకరరావు, జిల్లా ఉద్యానాధికారి, అనకాపలి

బెంగాల్ యువతి మృతి కేసులో లోతుగా దర్యాప్తు

▶ వార్త 2లో..

ఉక్కు పరిరక్షణ దీక్షల్లో మహిళలు

▶ వార్త 2లో..

అత్యాచార నిందితున్ని కఠినంగా శిక్షించాలి

▶ వార్త 2లో..



విశాఖ నగరంలో నిరసన తెలుపుతున్న దస్తావేజులేఖర్లు

దస్తావేజులేఖర్ల పెన్‌డౌన్

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద నిరసనలు వార్త 11లో..

అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్‌భారాలపై

సిపిఎం సమరభేరి ప్రారంభం

◆ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సంతకాల సేకరణ ◆ ప్రజల సమస్యలను తెలుసుకున్న నాయకులు

అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలపై సిపిఎం తలపెట్టిన సమరభేరి కార్యక్రమం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో బుధవారం ప్రారంభమైంది. పలుచోట్ల ఆ పార్టీ నాయకులు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంతకాల సేకరణ చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.

ములగాడ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారీగా పెంచిన వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలు, స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా జివిఎంసి 62వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీలో సిపిఎం శ్రేణులు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గ్యాస్ బండ ధర రూ.200 తగ్గించి మిగతా 2లో..



అల్లూరి సీతారామరాజు కాలనీలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గునాయుడు తదితరులు

నేడు భెల్ గుర్తింపు సంఘ ఎన్నికలు

ప్రజాశక్తి -గాజువాక : భెల్ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు గురువారం జరుగనున్నాయి. రెండేళ్లకోసారి జరిగే ఈ ఎన్నికలకు సంబంధించి గురువారం భెల్ హెచ్‌పివిపి యూనిట్ మెయిన్ గేట్ లోపల ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నాయి. మొత్తం 446 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ అనంతరం సాయంత్రం 5 గంటలకు ట్రైనింగ్ సెంటర్ వద్ద ఓట్లు లెక్కింపు కార్యక్రమం చేపడతారు. ఈ పోటీలో ప్రోగ్రెసివ్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, బిఎంఎస్ సంఘాలు పోటీలో ఉన్నాయి.



శంకుస్థాపన చేస్తున్న మేయర్ గొలగాని, కెకె.రాజు తదితరులు

బిటి రోడ్డు, డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 42వ వార్డు పరిధి రైల్వే న్యూ కాలనీలో జివిఎంసి ప్రైమరీ స్కూల్ వద్ద రూ. కోటి నాలుగు లక్షల అరవై ఒక వేయి వ్యయంతో బిటి రోడ్డు, డ్రైయినేజీల నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి ఆధ్వర్యాన మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, డిఇ భరణి, ఎఇ రవణమ్మ, ప్రసాద్, నాగమణి, సబ్బి నూకరాజు, కంచు రమణమూర్తి, వెంకటేష్, సూర్యనారాయణ, పీలా గణేష్, శివ, ఖాన్, గీతా గౌరీ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ మరమ్మతులు చేసి నీటిని అందిస్తున్న లక్ష్మీబాయి

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 75వ వార్డు పరిధి ముసలినాయుడుపాలెంలో మంచినీటి సమస్యను స్థానిక కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి పరిష్కరించారు. గత కొంతకాలంగా మురుగు వాసనతో కూడిన మంచి నీరు సరఫరా కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య కార్పొరేటర్ దృష్టికి వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యకు పరిష్కారంగా కొత్త మంచినీటి పైపు లైన్ వెయ్యాలని పదే పదే కోరారు. దీంతో కొత్త పైపు లైన్లను ఏర్పాటుచేశారు. సమస్యపై పరిష్కారంపై లక్ష్మీబాయి, వెంకట రమణారెడ్డిలకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక భవనం ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు పరిధి రేసపువానిపాలెం వద్ద రూ.20 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యాన మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు బుధవారం ప్రారంభించారు. అనంతరం అదే భవనంపై మరో రూ.20 లక్షలతో అదనపు అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఇఇ శ్రీనివాస్, డిఇ శ్రీనివాసరాజు, ఎఇ శ్రీరామూర్తి, మాజీ కార్పొరేటర్ జివి.రమణి తదితరులు పాల్గొన్నారు.

భారాలపై సిపిఎం సంతకాల సేకరణ



బంగ్లామెట్టలో సంతకాలు సేకరిస్తున్న రవ్వ నరసింగరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యాన బుధవారం పలుచోట్ల సంతకాల సేకరణ చేపట్టారు.

తగరపువలస: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు నిరసనగా సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన జివిఎంసి ఒకటో వార్డు పరిధి కొత్తపేట, బంగ్లామెట్ట ప్రాంతాల్లో పార్టీ జోన్ కార్యదర్శి రవ్వ నరసింగరావు ఆధ్వర్యాన సంతకాలు సేకరించారు. గ్రామ, వార్డు సచివాలయం పరిపాలనా కార్యదర్శికి సంతకాలతో కూడిన వినతులు అందజేస్తామని నరసింగరావు తెలిపారు.

గోపాలపట్నం : సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యాన స్థానిక రైతు బజార్ వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి బలివాడ వెంకటరావు, నాయకులు పి.సత్యనారాయణ, ఎస్.సత్యనారాయణ, ఆర్.శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : పూర్ణా మార్కెట్ స్ప్రింగ్ రోడ్డులో ముఠా కళాసీలు సిపిఎం నాయకులు ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సంతకాల సేకరణ, పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వై.రాజు మాట్లాడారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కె.సంతోష్ కుమార్, సిఐటియు జోన్ కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సిపిఎం అచ్యుతాపురం డివిజన్ కన్వీనర్ ఆర్ రాము ఆధ్వర్యంలో బుధవారం పూడిమడక, తంతడి గ్రామాల్లో సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తంతడి రాజన్న పాలెం గ్రామాలలో ఫార్మా కోసం సేకరించిన భూములకు పరిహారం జాబితాలు తయారీలో జరిగిన అవకతవకలపై మాట్లాడారు. పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోడిపల్లి అప్పారావు, కె.సోమునాయుడు, చేపల తాతయ్య, కృష్ణ, గనగళ్ల నూకరాజు, దొడ్డమ్మ పాల్గొన్నారు.

కె.కోటపాడు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండలంలోని మేడిచర్ల గ్రామంలో బుధవారం సిపిఎం జిల్లా నాయకులు గండి నాయిని బాబు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎర్ర దేవుడు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముఠా కార్మికులు



గోపాలపట్నంలో సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు



అచ్యుతాపురంలో ప్రచారం



మేడిచర్లలో సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

జివిఎంసి కాంట్రాక్టర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి కాంట్రాక్టర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రొంగలి జగన్నాధం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సర్వసభ్య సమావేశంలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ప్రస్తుత కార్యవర్గం గడువు ముగియడంతో నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం 11 మంది సీనియర్ సభ్యులతో కూడిన కమిటీ వేశారు. నూతన కార్యవర్గం ఎంపిక కోసం వారికి సర్వ హక్కులను ఇస్తూ ఏకగ్రీవముగా తీర్మానం చేశారు. అనంతరం ముఖ్య అతిథి జగన్నాధం మాట్లాడుతూ, త్వరలోనే కాంట్రాక్టర్ల సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఎన్నికల కమిటీ ఆధ్వర్యాన అందరికి ఆమోదయోగ్యమైన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక జరుపుతామని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశములో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి.సత్యనారాయణ (భాను), కన్వీనర్ గొంప చంద్రమౌళి, ప్రధానకార్యదర్శి రంధి సాధూరావు, దాదాపు 300 మంది సభ్యులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న రొంగలి జగన్నాధం

పలు చోట్ల వృక్షా బంధన్




వృక్షానికి రాఖీ కడుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రజాశక్తి-విశాఖపట్నం : సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, గ్రీన్ టీమ్స్ ఎన్జీవో, ఫ్రైడే ఫర్ ఫ్యూచర్ ఎపి సంస్థతో కలిసి "చెట్లను రక్షించండి ప్రచారం"లో భాగంగా బుధవారం 'వృక్షా బంధన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.మాణిక్య కుమారి ఆధ్వర్యాన రాఖీ పండుగ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ సమీపంలోని పురాతన మర్రి చెట్టుకు రాఖీలు కట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఆ పరిసరంలోని చెట్లకు రాఖీలు కట్టారు. కళాశాల ఆవరణలోని చెట్లకు విద్యార్థులు, అధ్యాపకులు రాఖీలు కట్టి చెట్లను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. గ్రీన్ టీమ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు రత్నం విద్యార్థులతో మాట్లాడుతూ, అడవి జంతువులు, పక్షులకు ఆహారం, ఆశ్రయం కల్పించే స్థానిక జాతులను పెంచడం ద్వారా నగరంలో పచ్చదనాన్ని మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ షైజీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె.నిర్మల, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 45వ వార్డు పరిధి సంతోషిమాత కాలనీలోని జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహ సముదాయంలో 45 కుటుంబాలకు ఇళ్ల పట్టాలను ఉత్తర నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కెకె.రాజు పంపిణీ చేశారు. రెండు దశాబ్దాలుగా ఇళ్లలో నివాసముంటున్నా ఇంతవరకు పట్టాలు మంజూరు చేయలేదు. విద్యుత్ సదుపాయం, మౌలిక వసతులు కల్పించలేదు. ఈ విషయం కెకె.రాజు దృష్టికి వచ్చిన తరువాత ఆయన పలుమార్లు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. బుధవారం ఇళ్ల పట్టాలను పేదలకు అందించారు. రెండు దశాబ్దాల కాలంగా వేచి ఉన్న సంతోషిమాత కాలనీవాసులకు సొంతింటి కళను సాకారం చేశారని 45వ వార్డు కార్పొరేటర్ కంప హనుక్ అన్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, గతంలో మోసపూరితమైన హామీ ఇచ్చి అధికారం చేపట్టిన ప్రభుత్వాలు టిడ్కో ఇళ్ల పేరుతో బోగస్ పత్రాలు చేతిలో పెట్టి కాలయాపన చేశాయని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, హౌసింగ్ ఇఇ, ఎఇ, ఎపిడి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలు అందిస్తున్న కెకె.రాజు

1న విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి -పిఎం.పాలెం : జోన్ - 3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిఎం.పాలెం 11 కెవి ఫీడర్ మరమత్తుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పిఎం.పాలెం సబ్ స్టేషన్ ఎఇఇ మండల అప్పలనాయుడు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ, వాకర్స్ పార్క్ ఎదురుగా ఉన్న ఏరియా, అశోక్ నగర్, యాక్సిస్ బ్యాంకు వెనుక ఉన్న ఏరియా, పంచాయతీ ఆఫీస్ ఏరియా తదితర ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

వెంపాడకు సత్కారం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎంతో కాలంగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా తగరపువలసకు చెందిన స్వచ్ఛంద సేవకులు వెంపాడ శ్రీనివాసరెడ్డిని ఎఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బుధవారం ఘనంగా సత్కరించారు. గుంటూరులో అఖిల భారత ఎన్జీవో సంఘం, కెబిఆర్ ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే ఎం.గిరిధరరావు చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డికి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్కడి డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఎపి, తెలంగాణ ఎన్జీవోలు పాల్గొన్నారు



నిర్మాణం పూర్తయిన శ్మశాన వాటిక

శ్మశాన వాటిక నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి- తగరపువలస : భీమిలి మండలం, మూలకుద్దు పంచాయతీ, పాత మూలకుద్దు గ్రామంలో చిప్పాడ దివీస్ యాజమాన్యం ఆర్థిక సాయం రూ.16 లక్షలతో చేపట్టిన శ్మశాన వాటిక నిర్మాణం పూర్తయినట్లు సంస్థ సిఎస్ఆర్ అధికారి నాగరాజు బుధవారం తెలిపారు. వైసిపి నాయకులు కొల్లి కోటిరెడ్డి, గ్రామస్తులు ఎంఎస్ఎన్.రెడ్డి, రామకృష్ణ, ఆశి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎంవివికి అభినందనలు

ప్రజాశక్తి-ఆరిలోవ : తూర్పు నియోజవర్గం సమన్వయకర్తగా ఎంపీ ఎంవివి.సత్యనారాయణ నియమించడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, 10వ వార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు, బూత్ కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

బోగస్ ఓట్లు చేర్పించామనడం అవాస్తవం

ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు



ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గానికి సంబంధించి 66వ పోలింగ్ బూత్‌లో 66363 ఓట్లకు గాను 15516 ఓట్లు బోగస్‌గా చేర్పించారని బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు చెప్పారు. సీతమ్మధారలోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బోగస్ ఓట్లు చేర్పించామన్న ఆరోపణలపై అధికారుల సమక్షంలో బహిరంగ చర్చకు విష్ణుకుమార్‌రాజు రావాలని కెకె.రాజు సవాల్ విసిరారు. ప్రభుత్వంపై విషప్రచారం ఆపి నీతి, నిజాయతీతో రాజకీయం చేయాలని ఆయన హితవు పలికారు. విష్ణుకుమార్‌రాజు బిజెపి కండువా వేసుకొని, చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు ఉత్తర నియోజకవర్గంలో విష్ణుకుమార్‌రాజు పంపిణీ చేసిన 18 వేల ఇళ్ల పట్టాలు తప్పుడు పట్టాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో సుమారు 4500 ఇళ్ల నిర్మాణంలో విష్ణుకుమార్‌రాజు కాంటాక్ట్ పొంది అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎఎస్ఆర్.నగర్ కాలనీ, సంతోషిమాత కాలనీలో ఆయన ఎమ్మెల్యేగా ఉండగా ఒక ఇల్లు కూడా కట్టిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనూక్, వైసిపి నాయకులు పైడి రమణ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తర్లువాడలో నేచురల్ ఫార్మింగ్ కూరగాయల గొడౌన్

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన నేచురల్ ఫార్మింగ్ కూరగాయల మార్కెటింగ్ గొడౌన్‌కు రైతులు నేరుగా కూరగాయలను తరలించాలని అవని ఆర్గానిక్ సంస్థ అధికారి బిందు పేర్కొన్నారు. పాలవలస గ్రామంలో బుధవారం ఆమె 10 మంది కూరగాయల రైతులను కలిశారు. రైతులు ఆర్గానిక్ పద్ధతులో పండించే కూరగాయలు, ఆకుకూరలను గతంలో ఎంవిపి కాలనీకి తరలించేవారమని, ప్రస్తుతం తర్లువాడలో ఉన్న గోడౌన్‌కు పంపించాలని చెప్పారు. ఈ సందర్భంగా వేసిన కూరగాయల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారంలో 2 రోజులు తర్లువాడ గోడౌన్‌కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ వనజ, చక్రవర్తి, ఐసిఆర్‌పిఎస్ పాల్గొన్నారు.



నేచురల్ పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు తృతీయ స్థానం



తృతీయ స్థానంలో నిలిచిన జిల్లా ఫుట్‌బాల్ జట్టు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎపి ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యాన విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా లయోలా కళాశాలలో ఈ నెల 29, 30 తేదీల్లో అండర్ -13 విభాగం రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచింది. త్వరలో అనంతపురంలో జరుగనున్న జాతీయ ఫుట్‌బాల్ టోర్నీలో ఎపి జట్టు పాల్గొనుందని ఎపి ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏలూరు ఎంపీ శ్రీధర్ తెలిపారు. మూడో స్థానంలో నిలిచిన జిల్లా జట్టును ఎంపీ శ్రీధర్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజారావు, కార్యదర్శి అక్కరమాని చినబాబు అభినందించారు.

మెరుగైన ఆరోగ్యంపై జిమ్సర్‌లో 2, 3 తేదీల్లో సదస్సు

ప్రజాశక్తి-మధురవాడ : ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన స్థిరమైన అభివృద్ధికి తోడ్పడే మెరుగైన ఆరోగ్య కార్యక్రమాలపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ఆసుపత్రి సామాజిక వైద్య విభాగం ఆధ్వర్యాన సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్‌జి.నాగమణి తెలిపారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ సంయుక్తంగా గీతం వేదికగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో బాలలు, కౌమారంలో ఉన్న పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్యం, పర్యావరణం, గిరిజన ఆరోగ్యం, వివిధ ఆరోగ్య పథకాల ఆవిర్భావం, అంటువ్యాధులు, వైద్య ఆరోగ్య నిర్వహణ పద్ధతులపై నిపుణులు ప్రసంగిస్తారని తెలిపారు.

క్రీడా పోటీల్లో సన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాన్ని అందిస్తున్నజాయింట్ కలెక్టర్ విశ్వనాథన్

ప్రజాశక్తి -భీమునిపట్నం : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సన్ స్కూల్ విద్యార్థులను పలువురు అభినందించారు. గోపాలపట్నం డిఎస్ఎ మినీ స్టేడియం వేదికగా జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వ కారణమన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పి.అరుణ్‌కుమార్, ఎన్.లక్ష్మి, బి.గౌరిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఎంబిఎ విద్యార్థిని అదృశ్యం

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక ఆదర్శనగర్‌లో ఉంటున్న ఎంబిఎ విద్యార్థిని ఈ నెల 29న అదృశ్యం అయినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా వెలగొండల గ్రామానికి చెందిన కె.మౌనిక (25) ఎంబిఎ చదువుతోంది. భర్త రాజశేఖరరెడ్డి బెంగళూర్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి వివాహమై నాలుగు నెలలు అవుతుంది. క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉన్నందున ఇక్కడకు వచ్చి ఆదర్శనగర్‌లో ఉంటున్న చెల్లెలు ఇంటికి వచ్చింది. ఈ నెల 29న ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన మౌనిక సాయంత్రం 7 గంటలకు ఫోన్ చేసి సొంతంగా బతుకుతానని చెప్పింది. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఈ మేరకు భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు కార్లు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి- కరాస: విశాఖ ఎన్ఎడి కూడలి కరాస బిఆర్‌టిఎస్ రోడ్డులో బుధవారం ఎదురెదురుగా వచ్చిన రెండు కార్లు ఢీకొని ఒకరు మృతిచెందారు. కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు సంబంధించి ఎయిర్‌పోర్టు పోలీసుల కథనం ప్రకారం... కంచరపాలెం నుంచి ఎన్ఎడి వైపుగా వెళ్తున్న సిఫ్ట్ డిజిర్ కారు అటుగా వెళ్తున్న బస్సును అధిగమించే క్రమంలో ఎదురుగా వస్తున్న రెడ్డ్ కలర్ ఫోర్డ్ కారును బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో సిఫ్ట్ డిజిర్ కారులో ఐదుగురు, రెడ్డ్ కలర్ ఫోర్డ్ కారులో ఐదుగురు పెద్దవారితో పాటుగా ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ప్రమాద దాటికి రెండు కార్లలో ఉన్న ఐదుగురికి తీవ్రగాయలయ్యాయి. గాయపడ్డ వారిని స్థానికులు సమీప ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సిఫ్ట్ డిజిర్ కారులో ప్రయాణిస్తున్న జ్యోతి (65) ఆసుపత్రిలో మృతి చెందారు. సిఫ్ట్ డిజిర్ కారు డ్రైవ్ చేస్తున్న యువకుడు ప్రణయ్ (22), ఫోర్డ్ కారు డ్రైవ్ చేస్తున్న కార్తీక్ (35) ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఎయిర్ పోర్టు సిఐ బిఎండి ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయిని హైమావతికి సన్మానం

ప్రజాశక్తి-సీతమ్మధార : తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు భాష వికాస వారోత్సవాల్లో మాధవధార ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎ.హైమావతిని ప్రత్యేకంగా ఆహ్వానించి విజయవాడ తుమ్మపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఈ నెల 29న సత్కరించిన శుభ సందర్భంగా మాధవధారలో ఆమెను బుధవారం సన్మానించారు. హైమావతిని మాధవధార హైస్కూల్‌లో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, పేడాడ రమణికుమారి, పైడి శ్రీను, పి.సునీత, తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ప్రజాశక్తి -ఆనందపురం : మద్యం తాగి వాహనం నడిపిన వారికి జరిమానాతోపాటు పరిసరాలను పరిశుభ్రం చేసే విధంగా భీమిలి 15వ అడిషనల్ మెట్రో పోలిటన్ మెజిస్ట్రేట్ జి విజయలక్ష్మి తీర్పునిచ్చారు. ఆనందపురం పరిధిలో మొత్తంగా మందుబాబులకు రూ.37 వేలు జరిమానా విధించారు. ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిధ కూడళ్లలో మద్యం తాగి పట్టుబడ్డ మందుబాబులుకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానాలతో పాటు కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా భీమిలి సెయింట్ ఆన్స్ స్కూల్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలను మందు బాబులతో చేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం మాట్లాడుతూ, మద్యం తాగి వాహనం నడిపితే జరిగే పరిణామాలను వివరించారు. మద్యం తాగి వాహనం నడపవద్దని కోరారు.



సెయింట్ ఆన్ స్కూల్ పరిసరాలను మందు బాబులతో పరిశుభ్రం చేయిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖపట్నం
గురువారం 31 ఆగస్టు 2023

ఎయు పరిశోధక విద్యార్థిగా ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లేనరీ రీసెర్చ్ హబ్‌లో పరిశోధక విద్యార్థిగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు చేరారు. బుధవారం ఎయు వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి నుంచి ఆయన ఉత్తర్వులను స్వీకరించారు. అనంతరం ఏయూ వీసీతో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెండు సంస్థలకు సంబందించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ, ఆర్‌టిసి కార్గో సేవలకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో వస్తువులను రవాణా చేయడంతో ప్రజలు గణనీయంగా ఆదరిస్తున్నారని తెలిపారు. నూతనంగా బస్సులు కొనుగోలు, ఎలక్ట్రిక్ బస్‌ల వినియోగం తదితర అంశాలను వివరించారు.

ఎయు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఏయూలో బిబిఎ, ఎంబిఎ చేస్తున్న విద్యార్థులకు ఆర్‌టిసి సంస్థలో ఇంటర్న్‌షిప్ కల్పించాలని కోరారు. వర్సిటీ నుంచి త్వరలో లిఖితపూర్వకంగా ప్రతిపాదన పంపుతామన్నారు. ఏయూ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందిచడానికి ఆర్‌టిసి ఎండి ద్వారకాతిరుమలరావు సంసిద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం ఆచార్యులు డి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



ఎయు వీసీ నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న ద్వారకా తిరుమలరావు

హాస్టల్ భవనాన్ని పరిశీలించిన వీసీ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థినుల వసతిగృహం ప్రగతి భవన్‌ను బుధవారం ఉదయం ఎయు వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి పరిశీలించారు. వచ్చేనెలలో విద్యార్థులు వచ్చే సమయానికి హాస్టల్ మరమ్మత్తులు పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యార్థులు వచ్చే సమయానికి హాస్టల్ గదులు, టాయిలెట్స్, డైనింగ్ రూమ్‌లు మరమ్మత్తులు పూర్తిచేసి, రంగులు వేయాలని సూచించారు. నూతనంగా పలు గదులను నిర్మించే అంశంపై చీఫ్ వార్డెన్ వినుత, యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకరరావులతో చర్చించి, తగిన సూచనలు చేశారు. పనులు వేగవంతం చేయాలని, నిర్ధారిత సమయానికి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.



హాస్టల్‌లో మరమ్మతు పనులపై ఆరా తీస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

నేడు రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యాన జాబ్ మేళా

ప్రజాశక్తి -అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేబాకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 31న డాక్టర్ రెడ్డీస్ కంపెనీ మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు డిప్లొమా (మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్/ ఇన్స్ట్రుమెంటేషన్) వరకు చదువుకొని 18 నుండి 21 మధ్య వయసు యువతీ, యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8143229228, 7036363272 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

వైసిపి నేతల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని జగనన్న కాలనీల లబ్ధిదారుల ముసుగులో వైసిపి నాయకులు దర్జాగా ప్లాట్లు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని పాయకరావుపేట, నక్కపల్లి, రాంబిల్లి, మునగపాక, అచ్యుతాపురం, అనకాపల్లి, కసింకోట మండలాల్లో జగనన్న కాలనీలో భారీ స్థాయిలో అవినీతి చోటు చేసుకుందని తెలిపారు. అనకాపల్లి మండలంలోని అక్కిరెడ్డిపాలెం, మారేడుపూడి, గోపాలపురం, వెంకటరమణ పేట గ్రామాల్లోని జగనన్న కాలనీలో వైసిపి వారు దర్జాగా భారీ భవంతుల నిర్మాణాలు చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వీటిపై పలువురు కలెక్టర్ ఫిర్యాదు చేసిన స్పందన లేదన్నారు. లబ్ధిదారులు నిర్మాణం చేసిన ఇళ్లను సైతం నాయకులు బలవంతంగా లాక్కొని అమ్మకాలు చేపట్టి లక్షల సంపాదిస్తున్నారన్నారు. లబ్ధిదారులు ముసుగులో వైసిపి నాయకులు కొండలను తవ్వేసి గ్రావెల్, రాయిని సైతం అక్రమంగా అమ్మకాలు చేపట్టారన్నారు. తక్షణమే జగనన్న కాలనీ లో జరుగుతున్న అవినీతిపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి అక్రమాలు వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

డైట్‌లో స్టూడెంట్స్ చాప్టర్ సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గిట్, గిట్ హబ్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే స్టూడెంట్ చాప్టర్ సదస్సు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ కె.సుజాత, సి.ఎస్.డి అండ్ సి.ఎస్.ఎమ్ విభాగాధిపతి ఎ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు తమ కోడింగ్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చని తెలిపారు. రిసోర్స్ పర్సన్ పి.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ గిట్ హబ్ ఉపయోగలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిఎం కోఆర్డినేటర్ వెంకట లక్ష్మీ, డీన్ అకాడమిక్స్ కె.పార్వతి, అసోసియేట్ డీన్ కృష్ణ నాగ్, వివిధ విభాగాధిపతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి- సబ్బవరం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్ బుధవారం సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. ఈహెచ్ఆర్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ఐడిని క్రియేట్ చేసి పేషెంట్లకు ఇవ్వాలని సూచించారు. పిహెచ్సిలోని 104 డ్రగ్ స్టోర్‌ను పరిశీలించి డ్రగ్ తరలించు విధానంపై సూచనలు చేశారు. గోటివాడ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ రికార్డులు పరిశీలించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని, ఆసుపత్రి చుట్టూ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఎస్ఎన్ఆర్ చక్రవర్తి, డాక్టర్ బి ఆశ, ఎంపిహెచ్ఓ జేసుదాస్, ఆర్ శిరీష, పి.సుధారాణి, ఏఎన్ఎం పాల్గొన్నారు.

యంత్రాలతో సాగు సులభతరం

ప్రజాశక్తి- సబ్బవరం

ఆధునిక సాంకేతిక పరికరాలతో వ్యవసాయ సాగు సులభతరమని స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు అన్నారు. వ్యవసాయ సాగు కొరకు రైతులందరూ యంత్ర పరికరాలను వినియోగించాలని సూచించారు. మండలంలోని గుల్లేపల్లి రైతు భరోసా కేంద్రంలో కష్టం హైరింగ్ సెంట్రల్ (సిహెచ్‌సి) ద్వారా యంత్ర పరికరాలు తీసుకున్నటువంటి సభ్యులు, రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సమకూర్చిన యంత్ర పరికరాలను సంబంధిత సిహెచ్‌సి సభ్యులు వారి అవసరాలకు వినియోగించుకోవడమే కాకుండా గ్రామంలోని మిగిలిన రైతుల అవసరాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేముడు బాబు, వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, విఎఏ హేమలత పాల్గొన్నారు.

ఘనంగా సుకుమార్‌వర్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - యలమంచిలి

స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు తనయుడు, డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్‌వర్మ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలస్థాయి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేశారు. కొక్కిరాపల్లి ప్రేమసమాజానికి పళ్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గోవిందరావు, పట్టణ వైసీపీ కన్వీనర్ బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : యు.సుకుమార వర్మ జన్మదిన వేడుకలు సందర్భంగా వైసిపి నాయకులు అచ్యుతాపురం మండల వికలాంగుల ఆశ్రమ పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేశారు. వికలాంగులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోన లచ్చన్న నాయుడు, కె.విమల నాయుడు, పిన్నమరాజు వాసు, ఒడిసెల శ్రీనివాసరావు, లాలం రాంబాబు, నర్మాల కుమార్, పట్నాయక్ పాల్గొన్నారు.

1న అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : అన్నా క్యాంటిన్‌ను సెప్టెంబరు 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభమౌతుందని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు గొర్లె శివనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 200 రోజులు నిరాటంకంగా పేదల కడుపు నింపిన 'అన్నా క్యాంటీన్' కొద్ది రోజులుగా అనివార్య కారణాల చేత మూతపడిందని, దాన్ని 1న ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రారంభిస్తే ఎక్కువ మంది పేదలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడుతున్నారు. గతంలో మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభించడం వలన ఆ రోజు అన్నా క్యాంటీన్ ఉందో లేదోనన్న అనుమానం ఉండేదని కొందరు తెలిపారు.

రూ.16 కోట్లతో రోడ్ల నిర్మాణం

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి : చాలాకాలంగా అనకాపల్లి ప్రజలు ఎదురుచూస్తున్న రహదారుల విస్తరణ, నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమై, దసరా నాటికి పనులు పూర్తవుతాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రహదారుల సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.16 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. పట్టణంలోని సుంకరమెట్ట జంక్షన్ నుంచి శారదా నది బ్రిడ్జి వరకు, నెహ్రూ చౌక్ జంక్షన్ నుంచి గుండాల జంక్షన్ వరకు, రింగ్ రోడ్ నుంచి అండర్ బ్రిడ్జి వరకు, రైల్వే స్టేషన్ నుంచి కోట్ని వీధి వరకు రహదారులను పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. విలీన గ్రామాల్లోని సూర్యనారాయణ స్వామి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని నాలుగు కిలోమీటర్ల మేర రెండున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కొత్తూరులో ఎర్ర చెరువును ఫార్మ కంపెనీ లారస్ సంస్థ సహకారంతో రూ.3కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎపి ఇన్లాండ్ వాటర్ వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు జానకి రామరాజు, నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, డాక్టర్ జి రామ్మూర్తి, గొల్లవిల్లి శ్రీనివాసరావు, సత్యదేవ్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి నరసింహరావు, జాజుల రమేష్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

స్థానిక కోల్డ్ స్టోరేజ్ నుంచి రైల్వే స్టేషన్ మీదుగా అండర్ బ్రిడ్జి వరకు రూ.94.10 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు, రైల్వే స్టేషన్ నుంచి కోట్ని వీధి వరకు రూ.48.5 లక్షలు15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డుకు, 80 వార్డులోని ఎన్‌హెచ్ 16 నుండి విలీన గ్రామాలైన రాజుపాలెం, వల్లూరు ప్రాంతాలకు రూ.247.30 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కొణతాల మురళి కృష్ణ, మాదంశెట్టి నీలబాబు, రత్నకుమారి, కెయం నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పలు దేవాలయాలకు పాలక మండళ్ల నియామకం

అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గొల్లవిల్లి

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి పట్టణంలోని ప్రముఖ దేవాలయాలకు పాలకమండళ్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ బుధవారం ప్రకటించారు. నూకాంబిక దేవస్థానం చైర్మన్‌గా కొణతాల మురళీకృష్ణ, భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఆళ్ల నాగేశ్వరరావు, సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్‌గా కెఎం.నాయుడు, దేవుని గుమ్మం వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, సిద్ధిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నుదురుపాటి తాతాజీని నియమించారు. వేల్పుల వీధిలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్‌కి వంశపారంపర్యంగా వస్తున్న వారు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. దీనికి ట్రస్టు బోర్టు సభ్యులను ప్రకటించారు. ఈ ఆరు దేవాలయాలకు సుమారు 40 మంది కార్యకర్తలకు చోటు కల్పించినట్లు మంత్రి తెలిపారు. అలాగే అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కసింకోట ప్రాంతానికి చెందిన గొల్లవిల్లి శ్రీనివాసరావును నియమిస్తున్నట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. అనంతరం నూతనంగా నియమించబడిన దేవాలయాల పాలకవర్గ సభ్యులను మంత్రి అమర్నాథ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ జి రామ్మూర్తి పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా రోడ్డు నిర్మాణంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

గ్రామ పంచాయతీ అవసరాలకు కేటాయించిన స్థలంలో స్థానిక వైసిపి నాయకుడు పంచాయతీ అనుమతి లేకుండానే రోడ్డు నిర్మాణానికి పూనుకోవడంపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు కొండపాలెం టిడిపి నాయకులు ముచ్చకర్ల తాతీలు బుధవారం విలేకరులకు తెలిపారు. కొండపాలెం రెవెన్యూ పరిధిలో12-2లో 12 సెంట్లు స్థలంలో, పంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ భవనం, మంచినీటి ట్యాంకు నిర్మాణం చేపట్టామని, పంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో అధికార పార్టీకి చెందిన గుమ్మడి రాజునాయుడు పంచాయతీ అనుమతి లేకుండా సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు డిపిఓ, మండల స్థాయి అధికారులు పరిశీలన చేశారని చెప్పారు.

8న తిరుపతి బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- అనకాపల్లి : రాష్ట్రాన్ని రక్షించు కుందాం - దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే భారీ బహిరంగ సభలో పార్టీ, కార్యకర్తలు, ప్రజా సంఘాలు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ బహిరంగ సభలో సీపీఐ జాతీయ నాయకులతో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, సహాయ కార్యదర్శులు జెవి.సత్యనారాయణ మూర్తి, ముప్పాళ్ల. నాగేశ్వరరావు ప్రసంగిస్తారని తెలిపారు. సమావేశంలో సీపీఐ నాయకులు రేఖా సొంతోష్, స్వామి పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా జ్యోతి ప్రియాంక

ప్రజాశక్తి- కె.కోటపాడు : స్థానిక తహశీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా సిహెచ్.జ్యోతి ప్రియాంక బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈమె చోడవరం మండలంలో వీఆర్వోగా పనిచేసి ఉద్యోగోన్నతిపై ఇక్కడకు విచ్చేశారు. ఈమె 2001 నుంచి 2014 మధ్య ఇక్కడ విఆర్ఓగా పనిచేశారు.. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన శ్రీనివాసరావు రెండు నెలల క్రితం బదిలీపై వెళ్ళగా అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది.

జుత్తాడ సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలో జుత్తాడ సచివాలయాన్ని అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకటసత్యవతి, స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాయాలతో ప్రజా అవసరాలు తీర్చడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, పంచాయతీరాజ్ డిఇ జి.ప్రసాద్, ఎంపీడీవో చైతన్య, నాయకులు బొడ్డేటి సూర్యనారాయణ, దొడ్డి వెంకటరావు, సర్పంచ్ ప్రసాద్, మల్ల శ్రీను పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ సత్యవతి



వాలీబాల్ కిట్టు అందజేస్తున్న అంజిబాబు తదితరులు

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని జనసేన పార్టీ మండల నాయకులు కుంచ అంజిబాబు అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో యువతకు తన ఆర్థిక సహాయంతో సమకూర్చిన వాలీబాల్ కిట్టును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీర దారుఢ్యాన్ని పెంపొందించుటకు దోహదపడతాయని తెలిపారు. వాలీబాల్ కిట్టు అందజేసిన వారిలో మారపరెడ్డి శివ, నాగులపల్లి మల్లు నాయుడు, బొంగు మల్ల భీమేష్ ఉన్నారు. కార్యక్రమంలో చౌడువాడ జనసేన నాయకులు చినరాయుడు, సాయి మురళి, సతీష్, పవన్, సన్యాసినాయుడు, వంశి, నాని, అరుణ, వసంత్ సాయి, పరమేష్, యుగంధర్, కార్తీక్, అప్పలరాజు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లిలో జోగి నాయుడు మాస్టారు గ్రంథాలయ 12వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు మంగళవారం రాత్రి అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు. తన తాతగారైన జోగినాయుడు మాస్టర్ పేరు మీద స్థాపించిన గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు వేడుకలు, తన తండ్రి బాబురావు జయంతి వేడుకలు ఒకే రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన రకాల ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన మల్లీశ్వరపు తులసి, చదరం రమ్య సాయిలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, గ్రంథాలయ గౌరవాధ్యక్షులు పెతకంశెట్టి రామ జోగినాయుడు, గ్రామ పెద్దలు మల్ల వరాహ నరసింహారావు, సాయి, మొల్లేటి కోటేశ్వరరావు, కోయిలాడ దశావతారం, భాస్కర్ రావు, బొడ్డేడ సత్యనారాయణ ,మల్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-చోడవరం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి మండలంలోని పిఎస్ పేట, జన్నవరం గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఓటర్ల తొలగింపు అధికంగా ఉన్నందున ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు వచ్చినట్లు తెలిపారు. రెండు గ్రామాల్లో ప్రజలను ఓటర్ల తొలగింపులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలను పరిశీలించి బిఎల్ఓల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి తిరుమల బాబు, స్థానిక సర్పంచ్ కే సన్యాసిరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విష జ్వరాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

జిల్లాలోని టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వం పంచాయతీల నిధులను దారిమళ్లించడంతో డబ్బులు లేక పారిశుధ్య పనులు కూడా చేయలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. దీంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు విష జ్వరాలకు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్థోమత లేని వారు వైద్యం చేయించుకోక మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతి పిహెచ్‌సిలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలని కోరారు.

సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని రామన్నపాలెం, బంగారమ్మ పాలెం గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఎంపీటీసీ నిధులు, మండల పరిషత్ నిధులతో కలిపి ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కోన లచ్చన్న నాయుడు, ఎంపీటీసీ సభ్యులు లాలం శ్రీనివాసు, నాగిరెడ్డి నాగేశ్వరరావు, సర్పంచులు సియాద్రి నాగనూకరాజు, డి.నాయుడు, జాగారపు అప్పలనాయుడు, మజ్జి రమణ, ధర్మారెడ్డి నాయుడు బాబు పాల్గొన్నారు.

వీఆర్ఎల సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి

వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలని కోరుతూ బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి కోటేశ్వరరావు మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలపై ఈనెల 25న చలో విజయవాడ సందర్భంగా వీఆర్ఏలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. ప్రభుత్వం ఇప్పటికైనా వీఆర్ఏల సంఘంతో చర్చలు చేసి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, విఆర్ఎల్ ప్రమోషన్లు కల్పించాలని, నామిని వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాన్ని పోలీసులు ద్వారా అణిచివేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, శ్రీను, దేముడు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో శ్రీనివాసరావుకు అందజేశారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న విఆర్ఎలు

జిల్లాస్థాయి వికలాంగుల క్రీడా పోటీలు

ప్రజాశక్తి-చోడవరం : ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అనకాపల్లి జిల్లా, విశాఖపట్నం రోటరీ క్లబ్ సెంటోనియల్ సమన్వయంతో బుధవారం చోడవరం ఉన్నత పాఠశాలలో వికలాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారిని ఎం.వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహిస్తే ఇస్తే వారు అద్భుతాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎ.కొత్తపల్లి విద్యార్థి ప్రతిభ

దేవరాపల్లి : వికలాంగుల జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో దేవరాపల్లి మండలం, ఏ.కొత్తపల్లికి చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. పరుగు పందెంలో ప్రవీణ్ ప్రథమ బహుమతి, రమ్య ద్వితీయ బహుమతి, చంద్రశేఖర్ తతీయ బహుమతి సాధించారు. భార్గవ నాయుడు షార్ట్ పుట్ స్లోలో, వాక్ నందు తనూజ్, ధనుంజయరావులు ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వై.స్వర్ణలత, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గాయత్రి విజేతలను అభినందించారు.

వైవి.సుబ్బారెడ్డిని కలిసిన యువ నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి : వైసిపి ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని వైసిపి యువ నాయకులు కర్రి మహాలక్ష్మి నాయుడు, సత్యదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ లక్ష్మీ నరసింహారావు మంత్రి అమర్నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్‌తో కలిసి అమరావతిలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డికి నూకాంబిక అమ్మవారి చిత్రపటం అందజేశారు. బొడ్డేడ కిరణ్, వీరాల సురేంద్ర పాల్గొన్నారు.

బొడ్డేడ ప్రసాద్‌ను కలిసిన జర్నలిస్టులు

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండల జర్నలిస్టు ఫోరం నూతన కార్యవర్గ సభ్యులు వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్‌ను స్థానిక క్యాంప్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు శ్రమించే జర్నలిస్టులకు వైసీపీ అండగా ఉంటుందన్నారు. అనంతరం ప్రసాదుకు శాలువ కప్పి సన్మానించారు. వెలగా జగదీష్, ఉపాధ్యక్షులు మల్ల కుమార్, ప్రధాన కార్యదర్శి కర్రి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పెంటకోట సత్యనారాయణ, కోరుబిల్లి బుజ్జి, పీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి- కశింకోట

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న నవరత్న పథకాలను అందజేస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. కశింకోట సచివాలయం-3 పరిధిలోని దాడివీధి, వేలంపేట, పెద్ద గుమ్మం వీధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, మండల అధ్యక్షులు మలసాల కిషోర్, జెడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు అనకాపల్లి ఎమ్‌పిపి గొర్లి సూరిబాబు, రాష్ట్ర వాటర్ వాస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిడిఓ రవికుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ మంత్రి జయరజనీ, అధికారులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలపై మంత్రి అమర్‌నాథ్‌కు వినతి

కసింకోట : కశింకోట మండలంలో సమస్యలపై రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు సిపిఎం నాయకులు డి.వరలక్ష్మి, దాకారపు శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. కశింకోటలోని పెద్ద గుమ్మం వద్ద శారదా నదిపై రైతులు రాకపోకల నిమిత్తం బ్రిడ్జిని నిర్మించాలని ప్రజల వద్ద సంతకాల సేకరణ చేసిన వినతి పత్రాన్ని అందజేశారు. పెద్ద గుమ్మం వీధి వద్ద శారదా నదిపై ఎడ్ల బండ్లు రాకపోకల నిమిత్తం బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచాలి

ప్రజాశక్తి-పరవాడ : విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు వ్యాయామ ఉపాధ్యాయుల కృషి చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎమ్‌వి.నాగేశ్వరరావు అన్నారు. లంకెలపాలెం హైస్కూల్‌లో పెందుర్తి నియోజకవర్గ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల ఉనికిని కాపాడుకోవడానికి ఇటువంటి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం కె.రమణ, కో-ఆర్డినేటర్లు లక్ష్మి రాణి, లోవరాజు, రెహ్మాన్, చందన్ వర్మ, సుజాత, పిడిలు అన్నాజీరావు, శ్రీదేవి, ఎన్‌వి రమణ, శ్రీలక్ష్మి, అమ్మాజీ, దేవి పాల్గొన్నారు.

నేడు పిఎసిఎస్ మహాజన సభ

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని నాగులపల్లి సహకార సంఘం మహాజన సభ ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు పిఎసిఎస్ కార్యనిర్వహణాధికారి ఎమ్మెస్‌సిహెచ్.నాయుడు తెలిపారు. నాగులపల్లి పిఎసిఎస్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ 31న మధ్యాహ్నం మూడు గంటలకు సంఘ చైర్‌పర్సన్ మల్ల ఉమామహేశ్వర అధ్యక్షతన ఈ మహాజన సభ జరుగుతుందని చెప్పారు. సభ్యులకు డివిడెంట్‌లు పంపిణీ తదితర అంశాలపై చర్చించుట జరగనుందని పేర్కొన్నారు.

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-వడ్డాది : విశాఖ రీజియన్ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మండల స్థాయి వార్షిక సమావేశం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలోని నేషనల్ టాలెంట్ స్కూల్‌లో బుధవారం నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి టి.వరప్రసాద్ (అక్షర స్కూల్) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రైవేటు స్కూల్ సమస్యలపై చర్చించారు. అనంతరం బుచ్చయ్యపేట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ మండల అధ్యక్షులుగా సిహెచ్. రాంబాబు (శ్రీచైతన్య స్కూల్ వడ్డాది), కార్యదర్శిగా సూర్యనారాయణ (రవి కాన్వెంట్ బుచ్చయ్యపేట), ట్రెజరర్‌గా రఘు (వికాస్ స్కూల్ సీతయ్యపేట) సభ్యులుగా రమణ (పిఎంఎన్ స్కూల్ వడ్డాది), శ్రీను (జాజిమొగ్గల స్కూల్ బుచ్చయ్యపేట) ఎన్నికయ్యారు.

జగనన్న పాలవెల్లువ రుణమేళా

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని చింతలపాలెం, నూతన గుంట్ల పాలెం గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా రుణమేళా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరిశింగబిల్లి పశు వైద్య అధికారి డాక్టర్ చైతన్యమణి మాట్లాడుతూ మహిళా పాడి రైతుల అభివద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ పాల కేంద్రానికి పాలు పోసే ప్రతి ఒక్క రైతుకు రూ.30వేలు రుణం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సహకార సంఘాల ద్వారా రూ.1లక్ష నుండి రూ1.60 లక్షల వరకు రుణాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొట్టే రాము, నరిశింగబిల్లి సహకార బ్యాంకు కార్యదర్శి ఎన్.అచ్చయ్య నాయుడు, ఏహెచ్ఏ రాజేష్, రూపవతి, అశ్వని, విఓఏలు, 85 మంది రైతులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామపంచాయతీలో జగనన్న పాలవెల్లువ రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చేందుకుగాను వివిధ బ్యాంకర్ల, రైతులతో రుణ మేళ కార్యక్రమం బుధవారం జరిగింది. గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమూల్ డెయిరీ చైర్మన్ పడాల శారద మాట్లాడుతూ ఐదు లీటర్ల సేకరణతో ప్రారంభమైన అమూల్ డెయిరీ నేడు రోజుకి 600 లీటర్ల సేకరణ స్థాయికి ఎదిగిందని తెలిపారు. డిసిసిబి మేనేజర్ రజిని, వెటర్నరీ డాక్టర్ టి ప్రశాంత్ కుమార్, అమూల్ డెయిరీ ఇన్చార్జ్ పి సాయికిరణ్, వైస్ ప్రెసిడెంట్ చదరం చిన్న, వార్డ్ మెంబర్ తర్రా సత్యా రావు, పీలా బుజ్జి, పాల్గొన్నారు.

ఘనంగా పైలా ప్రసాదరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కె.కోటపాడు

తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రం కె.కోటపాడులో పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిజి.కుమార్‌తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో పైలాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సేవకు కట్టుబడి వున్నానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, నాయకులు కన్నూరి నాగరాజు, కన్నూరి సూరిబాబు, లెక్కల మల్లేశ్వరరావు, బండారు నరసింహనాయుడు, లెక్కల అవతారమూర్తి, వేచలపు సింహాద్రప్పుడు, వెలగల పైడం నాయుడు, పూడి నారాయణమూర్తి, బొడ్డు అక్కునాయుడు, మాడుగుల మాజీ ఎంపిపి పుప్పాల అప్పలరాజు, అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, చీడికాడ మాజీ ఎంపిపి కుచ్చు కళావతి, రెడ్డి సన్యాసినాయుడు, దేవరాపల్లి నాయకులు దొగ్గ దేముడు నాయుడు, గుల్లిపల్లి అర్జునరావు, కొమర బాబురావు, పెద్దాడ వెంకటరమణ, కర్రి నాయుడు, గట్రెడ్డి కొండలరావు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న టిడిపి నేత పైలా ప్రసాదరావు

పలుచోట్ల రక్షాబంధన్

ప్రజాశక్తి-అనకాపల్లి

రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు బుధవారం జీవీఎంసీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాకయులు రాఖీలు కట్టి తమ సోదర భావాలను చాటుకున్నారు. చిన్నారులు రాఖీ ఆకారంలో కూర్చుని మంత్రి అమర్నాథ్‌కు స్వాగతం పలికారు.

యలమంచిలి : స్థానిక బ్రహ్మకుమారీస్ ఇన్‌ఛార్జి బికె.దేవి ఆధ్వర్యాన పట్టణంలోని ప్రముఖులను కలిసి విజయ తిలకం దిద్ది రాఖీలు కట్టారు. రాఖీ కట్టించుకున్న వారిలో తహశీల్దార్ రాణీ అమ్మాజీ, ఎంపిపి బోదెపు గోవిందరావు, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎస్బీఐ బ్యాంకు మేనేజరు రవికుమార్, ఎల్ఐసి బ్రాంచి మేనేజరు రాంబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాష్ ఉన్నారు.

గోపాలపట్నం : రక్షా బంధన్‌ను పురస్కరించుకొని 89వ వార్డు వైసిపి కార్యాలయంలో పశ్చిమనియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కు, వార్డు అధ్యక్షులు అయితంశెట్టి రేణుకగోపాలకృష్ణకు, నాయకులు ఆళ్ల పైడిరాజుకు వార్డు ఆర్‌పిలు, అక్కాచెల్లెమ్మలు రాఖీలు కట్టారు. విరాట్‌నగర్ బ్రహ్మకుమారి ఆశ్రమం ఇన్‌ఛార్జి బికె జ్యోతి జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావుకు ఆయన స్వగృహంలో రాఖీ కట్టారు.

భీమునిపట్నం : స్థానిక ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలోపేత లబ్ధిదారుల పిల్లలకు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి బుధవారం రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ బలోపేత కార్యక్రమం మేనేజర్ కర్రోతు దుర్గరాజు, కో-ఆర్డినేటర్ వి.సత్యనారాయణ, యానిమేటర్లు సరళ, అప్పలకొండ పాల్గొన్నారు.

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డికి బ్రహ్మకుమారీలు రాఖీ కట్టారు. అనంతరం వీసీ కార్యాలయ సిబ్బందికి కూడా రాఖీలు కట్టారు.

విశాఖ కలెక్టరేట్ : తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతి అని, మహిళా సాధికారత ఈ పార్టీతోనే సాధ్యమని టిడిపి విశాఖ పార్లమెంట్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీ భరత్ అన్నారు. బుధవారం రక్షాబంధన్ సందర్భంగా బీచ్ రోడ్‌లోని ఆయన కార్యాలయానికి మహిళలు పెద్ద ఎత్తున వచ్చి ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.



టిడిపి నేత శ్రీభరత్‌కు రాఖీ కడుతున్న మహిళలు

రక్షాబంధన్ వేడుకలు సోదర భావానికి ప్రతీకగా నిలుస్తాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధి రామేశ్వరి, జివిఎంసి అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాస్, ఎపి పవర్ డిప్లొమో ఇంజినీర్స్ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరరెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఆర్.నాగరాజు పట్నాయక్ పాల్గొన్నారు.

పటిష్టంగా ఓటర్ల సర్వే

-నర్సీపట్నం ఆర్‌డిఒ జయరాం


మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి-గొలుగొండ:ఓటరు సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం సూచించారు. బుధవారం మండలంలోని జోగుంపేటలో జరుగుతున్న ఓటరు సర్వేను ఆయన స్వయంగా పరిశీలించారు. మరణించిన వారిని ఓటరు జాబితాలో తొలగించడం, కొత్త ఓటర్లను చేర్పించడం వంటి విషయాలపై బిఎల్‌ఒలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శన

గొలుగొండ: మండలంలోని ఏఎల్‌పురం గ్రామం లో పోలింగ్ బూత్‌లను నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులకు పలు ప్రశ్నలు వేయగా విద్యార్థుల నుంచి సరైన సమాధానాలు రాకపోవడంతో ఉపాధ్యాయులను పిలిచి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

కస్తూర్బాలో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-చీడికాడ:జి.కొత్తపల్లి గ్రామంలో కస్తూర్బా పాఠశాలను జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి బుధవారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడారు. ప్రతి తరగతి గదికి వెళ్లి పాఠ్యాంశ పుస్తకాలను పరిశీలించారు.ఒకేషనల్ లైబ్రరీ విద్యార్థినిలు పడుకుంటున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు సక్రమంగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం చీడికాడ తహసిల్దార్ కార్యాలయంను సందర్శించి రికార్డులు పరిశీలించారు. కోణంలో భూ సమస్యలను తహసిల్దార్ రాణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దళిత కాలనీ పరిశీలించి ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఆయన వెంట డీఈవో వెంకటలక్ష్మి, ఎంపీడీవో జై ప్రకాష్ రావు, వివిధ శాఖల అధికారులు, డి పి ఆర్ సి జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఇవోపిఆర్‌డి కామేశ్వరరావు, ఎంఈఓలు బీవి రమణ బొంజుబాబు ఉన్నారు.


మాట్లాడుతున్న చిట్టిబాబు

1 నుంచి ప్రచారం : టిడిపి

ప్రజాశక్తి -పాయకరావుపేట:పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు అధ్యక్షతన ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు కార్యక్రమంపై చర్చించారు. ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృతస్థాయిలో సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి గ్రామాలలో ప్రచారం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియపరిచి, వైఎస్ఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలందరికీ వివరించాలని కోరారు. ఈ సమావేశంలో పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు పెడిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, కీర్తి సీతారాం, దేవరపు వెంకట్రావు, యాళ్ళ వరహాలు,కే కరి,చించలపు ప్రదీప్ ,కొండబాబు, శివ, సత్తిబాబు, మలిపెద్ది రమణ, సూరిబాబు, నాగరాజు, అప్పారావు, పేదిరెడ్డి వెంకటరమణ, ప్రసాద్, శ్రీను, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అందుబాటులో ఉంచాలి

- ఆర్‌ఐకు సిపిఎం వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి ఇసుక రీచ్‌లో ఇసుకను వెంటనే అందుబాటులోకి తీసుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ శివకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఇసుక రీచ్ లో సుమారుగా 40 రోజుల నుండి ఇసుక లేకపోవడంత సరఫరా నిలిచిపోయిందని, దీంతో జగనన్న ఇళ్ల కాలనీలో గృహ నిర్మాణాలు, స్వంతం గా నిర్మించుకుంటున్న నిర్మాణాలకు ఇసుక లేకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. దీంతో గృహ నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు సత్యనారాయణ, కే.సుబ్బాజీ, ఎల్.అప్పలరాజు పాల్గొన్నారు .

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక మున్సిపాలిటీలో రెండవ వార్డులో సిసి రోడ్లకు బుధవారం వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ, ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ కృషి తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి నిధులు కేటాయిం చారన్నారు. ఈ విడుదలైన నిధులతో వాటిలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

స్థానిక మున్సిపాలిటీ లో గల 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వార్డులో సమస్యలను ఎమ్మెల్యే గణేష్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు.


శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్

ఇందులో భాగంగానే వార్డుకు 20 లక్షలు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. దీంతో వార్డులో రోడ్డు నిర్మాణానికి ఈ బుధవారం పనులు ప్రారంభించామన్నారు.

ప్రతి బుధవారం ఉచితంగా ఒపి

డాక్టర్ లాలం వంశీకష్ణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: నర్సీపట్నం కేంద్రంగా ఉన్న లైఫ్ లైన్ ఆసుపత్రిలో ప్రతీ బుధవారం దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు ఉచితంగా ఓపి నిర్వ హించడం జరుగుతుందని డాక్టర్ లాలం వంశీకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల కారణంగా ప్రజలు పలు వ్యాధుల బారినపడి వాటిని నయం చేసుకునే క్రమంలో దీర్ఘకాలిక రోగులుగా మారుతున్నారన్నారు. వ్యాధి ప్రభలిన వెంటనే వైద్యులను సంప్రదించక పోవడంతోఓ వ్యాధులు ముదిరి వారు దీర్ఘకాలిక రోగులుగా మరే అవకాశం ఉందన్నారు. ఇటువంటి వారికోసం ప్రతి బుధవారం తమ ఆసుపత్రి లైఫ్ లైన్ ఆసుపత్రిలో ఉచితంగా పరిక్షించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లాలం వంశీకృష్ణ కోరారు.



సన్ షైన్ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-యాస్.రాయవరం:మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బుధవారం సన్ షైన్ హాస్పటల్‌ను ప్రారంభించారు.పేద ప్రజలకు అనుకూలంగా వైద్యం అందించడానికి అన్ని సదుపాయాలతో ప్రారంభిచామని డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ, పేద ప్రజలకు అందుబాటులో ఆధునిక పరికరాలు సన్ షైన్ హాస్పటల్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఆధునికి వైద్యానికి విశాఖపట్నం, కాకినాడ, తుని వెళ్ళవలసి వచ్చేదని ఇప్పుడు ఆ సమస్య లేకుండా అందరికీ అందుబాటులో ఉంటుందంతుందన్నారు.ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖులు విచ్చేశారు.

వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-హుకుంపేట:వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమని మండల తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు జన్ని మత్యరాజు దొర విమర్శించారు. మండలంలోని మత్స్యపురం పంచాయతీ డుంబ్రిగుడ, రాళ్ల మత్స్య పురం తదితర గ్రామలో బుధవారం పర్యటించారు. భవిష్యత్తు గ్యారంటీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల్లో రహదారి, తాగునీరు సదుపాయం కల్పించ లేదని విమర్శించారు.

ఏడాది నుంచి అందని వేతనాలు

అవస్థలు పడుతున్న పారిశుధ్య కార్మికులు




ప్రజాశక్తి-రోలుగుంట:ఏడాది కాలంగా తమకు జీతాలు ఇవ్వలేదని మండలంలో కొవ్వూరు పంచాయతీ పారిశుద్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అంబాసిడర్‌గా ఒకరు, పారిశుద్య కార్మికులుగా ఇద్దరు పని చేస్తున్నారు. తమ ముగ్గురికి గత దసరాలో జీతాలు ఇచ్చారని, అప్పటి నుండి ఇప్పటి నుండి జీతాలు ఇవ్వలేదని, దీంతో కుటుంబాలతో ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్, మండల, జిల్లా అధికారులు ఆలోచించాలని కోరుబిల్లి రాజు, ఎత్తుల గణేష్, పొట్టే కన్నబాబు ప్రజాశక్తి వద్ద వాపోయారు. సర్పంచ్‌ను తరచూ అడుగుగుతుంటే పంచాయతీ నిధులు పడ్డాయి కానీ, ఆ డబ్బును తమకు ఇవ్వడానికి అధికారుల అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. ఇలా ఏడాది కాలంగా జీతాలు ఇవ్వకపోతే ఎలా అని వాపోయారు. చెత్త ఎత్తుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న తమను ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వెల్లబుచ్చారు.

వేతనాలు చెల్లించాలి

మండలంలో 16 సచివాలయాల కేంద్రాల్లో సుమారు 70 మంది పారిశుద్య కార్మికులు పని చేస్తున్నారు. మేజర్ పంచాయతీ రోలుగుంట మినహా మిగిలిన గ్రామాల్లో పని చేసే వారందరికీ 10 నెలలు జీతభత్యాలు లేవని, తక్షణమే వారికి జీతాలు చెల్లించకపోతే ఆందోళన చేస్తాం.

ఈరెల్లి చిరంజీవి,
సిఐటియు నాయకులు



మోకాళ్లపై వినూత్న నిరసన

ప్రజాశక్తి -నక్కపల్లి:హెటిరో కొత్త పైపులైన్ అడ్డుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మత్స్యకారులు హెచ్చరించారు. పైపులైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహా ధర్నా 631వ రోజుకు చేరింది. ఆందోళన శిబిరం వద్ద బుధవారం మత్స్యకారులతో కలిసి అప్పలరాజు, సిపిఎం నాయకులు పైప్ లైన్‌కు వ్యతిరేకంగా మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, కంపెనీ వ్యర్ధ జలాలు సముద్రంలోకి వదలడంతో వేట సాగక ఉపాధి లేకుండా పోయిందన్నారు. పర్యావరణం కలుషితమై అనేక మంది మంది మరణించగా మరి కొందరు అనారోగ్యాలు పాలై ఇబ్బందులు పడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు మరింత ద్రోహం చేస్తున్నాయన్నారు. హెటిరో డ్రగ్స్ యాజమాన్యం తో కుమ్మక్కై కొత్తపైపు లైన్ వేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం చాలా అన్యాయమని అన్నారు. ప్రాణాలు తెగించైనా పైపులైను ఏర్పాటును అడ్డుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా హెటిరో డ్రగ్స్ కు పైపు లైన్ వేసుకోవడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, మత్స్యకారులు జీ.సోమేశ్వరరావు, సి.హెచ్.సోమేష్, పి.రమణ, వి.దేవుడు, పి.కాశీ, కె.కాశీ, డి.వీర్రాజు, జీ.కాశీ,వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న అప్పలరాజు, మత్స్యకారులు

దస్తావేజులేఖర్ల పెన్‌డౌన్



కోటవురట్లలో నిరసన చేపడుతున్న దస్తావేజులేఖర్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రైమ్-2 విధానం రద్దుచేయాలంటూ డాక్యుమెంట్ రైటర్లు బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆనందపురం : దస్తావేజులు తయారీలో నూతన విధానం ప్రైమ్-2 ద్వారా డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోతారంటూ ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆనందపురం మండల దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏనుగులు సత్యారావు మాట్లాడుతూ, తాము ఉపాధి కోల్పోవడమే కాకుండా దస్తావేజులు డిజిటల్ ద్వారా కొన్ని సమస్యలు తలెత్తుతాయని, రూ.కోట్లలో కొనుగోలు చేసిన ఆస్తులకు సరైన రక్షణ లేకుండా పోయే అవకాశముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపిల్ల ప్రసాదరావు, వేణుగోపాల్, ఉప్పాడ నవీన్, జగదీష్, రవికుమార్, పార్థసారథి, గణేష్, శివాజీ, సంతోష్ పాల్గొన్నారు.

పెందుర్తి : ముసిడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు నలబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ వృత్తిపై ఆధారపడి ఎంతోమంది బతుకుతున్నారని, నూతన పాలసీ తీసు కొచ్చి పొట్ట కొట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు.

భీమునిపట్నం : దస్తావేజు లేఖర్లు బుధవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, కామేశ్వరరావు, లక్ష్మి, భానుప్రకాష్, సుబ్రహ్మణ్యం, సాయి తది తరులు పాల్గొన్నారు

విశాఖ కలెక్టరేట్ : ప్రైమ్ సాఫ్ట్‌వేర్ 2.0ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు దస్తావేజు లేఖర్లు టర్నర్ చౌల్ట్రీకి ఎదురుగా ఉన్న రిజిస్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. విధులు బహిష్కరించి, నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మజ్జి మురళి, ఎస్.షణ్ముఖరావు నాయకత్వం వహించారు.

యలమంచిలి:కంప్యూటరైజ్డ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (కార్డ్) విధానాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు బుధవారం సమ్మెకు దిగారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమ్మెలో భాగంగా సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేఖర్ల ప్రమేయం లేకుండా సెప్టెంబరు 15 నుండి నేరుగా రిజిస్ట్రేషన్లు చేయడానికి చేస్తున్న ప్రభుత్వ విధానం వల్ల తాము తీవ్రంగా నష్టపోతామని తెలిపారు. యలంమచిలిలో సుమారు 54 కుటుంబాలు రోడ్డు పడనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిళ్లా నాగేశ్వరరావు, శెలంశెట్టి సాగసాయి, ఆర్లె ఉమ, శానాపతి రాము, తమ్మిశెట్టి వరలక్ష్మి ఉన్నారు. దీనిపై సబ్ రిజిస్ట్రార్ ఎం.అప్పారావును వివరణ కోరగా, సెప్టెంబరు 15 నుండి నేరుగా ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రోజూ కనీసం సుమారు 25, 30 రిజిస్ట్రేషన్లు చేసేవాళ్లమని, సమ్మె కారణంగా కేవలం మూడు మాత్రమే చేశామని చెప్పారు.

సబ్బవరం : ప్రభుత్వం నూతన రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేయొద్దని, దస్తావేజుల లేఖర్ల జీవనోపాధికి గండి కొట్టొద్దని కోరుతూ దుర్గమాంబ దస్తా వేజు లేఖర్ల సంఘం ఆధ్వర్యాన సబ్బవరం మండల కేంద్రంలో పెన్‌డౌన్ కార్యక్రమం బుధవారం చేపట్టారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ ఎంవి.రత్నకుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శేఖరమంత్రి శ్రీనివాసరావు, భిక్కవల్లి రాంబాబు, వల్లభజోస్యుల సీతారామమూర్తి, బొగ్గారపు రత్నాజీ, బోకం ఈశ్వరపాలవెల్లి, జూరెడ్డి రామమూర్తి, రావాడ చంద్రశేఖర్, వడిసెల దేముడు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి:రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ నూతనంగా అమలు చేయనున్న సాఫ్ట్ వేర్ కార్డ్ ప్రైమ్ 2.0 ను వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్ల రాష్ట్ర యూనియన్ 30, 31 తేదీల్లో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టాలని పిలుపు మేరకు స్థానిక దస్తావేజు లేఖర్లు బుధవారం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ తమ మద్దతును ప్రకటించారు. దస్తావేజు లేఖర్లతో కలిసి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నూతన రిజిస్ట్రేషన్ పద్ధతిని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. కొత్త పద్ధతిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘ నాయకులు చిన్న కృష్ణమూర్తి, దాతారం మురళీకృష్ణ, దస్తావేజు లేఖర్లు, సహాయకులు నవర వెంకట రమణ, పంపరబోయిన లోవరత్నం, వెలగా లోకేష్ పాల్గొన్నారు..



సబ్బవరంలో..

నర్సీపట్నం టౌన్: నూతన రిజిస్ట్రేషన్ విధానంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని దస్తావేజు లేఖర్లు స్థానిక ఐదు రోజుల జంక్షన్‌లో వినాయక ఆలయం వద్ద బుధవారం పెన్ డౌన్ సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా దస్తవేజు లేఖరులు మాట్లాడుతూ, ప్రైమ్ -2 విధానంను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దస్తావేజు లేఖర్లు చేస్తున్న ఈ సమ్మె కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర మద్దతు పలికారు.నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్ తో పాటు దస్తావేజు లేఖర్ల సంఘం నర్సీపట్నం అధ్యక్షులు సున్నం చిదంబరస్వామి, వైస్ ప్రెసిడెంట్ నరం సన్యాసినాయుడు, సెక్రటరీ శివకుమార్, వాణి, కన్నబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

కోటవురట్ల:దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద బుధవారం చేపట్టారు. నూతనంగా చేపట్టిన 2.0 వల్ల దస్తావేజు లేఖలతో రోడ్డున పడే అవకాశం ఉన్నట్లు ధర్నాలో పాల్గొన్న వారు తెలిపారు.

ముఠా కార్మికుల నిరసన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ముఠా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఐదో వార్డ్ సచివాలయం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. సచివాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రెల్లి చిరంజీవి మాట్లాడుతూ, ముఠా కార్మికులు నర్సీపట్నం డివిజన్ పరిధిలో 300 మంది ఉన్నారని, ప్రతిరోజు షాపులకు ఎగుమతులు దిగుమతులు చేస్తూ ఉంటారని తెలిపారు. ప్రభుత్వాలు వీరిని పట్టించుకోలేదన్నారు. తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఈ వ్యాపారాలతో వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని తెలిపారు. ముఠా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఠా కార్మికులకు ప్రత్యేకమైన చట్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కేవీ సూర్యప్రభ, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందు, రమణ, శ్రీను, అప్పారావు పాల్గొన్నారు



నినాదాలు చేస్తున్న ముఠా కార్మికులు

గుణ దంపతులకు సత్కారం



సత్కరిస్తున్న మత్స్యకార నేతలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటకు చెందిన మత్స్యకార మహిళ, జువాలజీ ఒప్పంద అధ్యాపకురాలు మైలపల్లి గుర్రమ్మ (గుణ) చేపలపై పరిశోధ నలో డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒప్పంద పద్ధతిలో జువాలజీ అధ్యాపకురాలుగా పని చేస్తున్నారు. సముద్రంలో లభించే కానకడత చేపల ప్రత్యుత్పత్తి వ్యవస్థపై గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలో పరిశోధన చేసి, నివేదిక సమర్పించడంతో ఆమెకు డాక్టరేట్ వచ్చింది. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు పట్టా ప్రదానం చేశారు. ఈ మేరకు బుధవారం జాతీయ మత్స్యకార సంఘం జిల్లా సభ్యులు గుణ దంపతులను సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కొదండరావు, సిరిపల్లి అప్పలరాజు, మండల అధ్యక్షులు వాసుపల్లి శివ, వంకా కాశీరావు పాల్గొన్నారు.

బోర్లు ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో రెండు చేతి బోర్లు ఏర్పాటుకు బుధవారం ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. నక్కపల్లి జాతీయ రహదారి ఆనుకుని ఉన్న అంబేద్కర్ భవనం వద్ద, బండారుపేటలో రామాలయం వద్ద చేతి బోర్లు ఏర్పాటును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, సర్పంచ్ జయ రత్నకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, వైసీపీ నాయకులు బంగార్రాజు, అల్లాడ కొండ తదితరులు పాల్గొన్నారు .



శంకుస్థాపన చేస్తున్న వీసం



మాట్లాడుతున్న చింతకాయల రాజేష్

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ప్రజాశక్తి-గొలుగొండ:2024 ఎన్నికల్లో టిడిపి విజయం కోసం సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి అయ్యన్న తనయులు, నర్సీపట్నం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు చింతకాయల రాజేష్ కోరారు. బుధవారం గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్‌పురం అల్లూరి పార్కులో మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. యువతకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. పార్టీ గెలుపునకు ఇప్పటి నుంచే కృత నిశ్చయంతో పని చేసి రాబోయే ఎన్నికల్లో టిడిపిని నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కష్టించి పని చేసే వారికి పార్టీ మంచి గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

అత్యాచారాలను అరికట్టాలి

ప్రజాశక్తి-గొలుగొండ:మహిళలపై జరుగుతున్న హింసలు, అత్యాచారాలను అరికట్టాలని గొలుగొండ మండలం పాత కేడిపేటలో బుధవారం ఏపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బందుల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న హింసలను, అత్యాచారాలు, హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం చెందాయన్నారు. మహిళలు పోరాటాలు ద్వారా తెచ్చిన చట్టాలను కూడా పటిష్టంగా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వస్తే మద్యపానాన్ని నిషేదిస్తామని చెప్పిన సిఎం జగన్ ఆ హామీ నెర వేర్చలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల పార్టీ సెక్రటరీ, సిపిఐ కార్యదర్శి మేక భాస్కర్ రావు, గౌరీ, వరాలు, దేవి, ప్రశాంతి. తదితరులు పాల్గొన్నారు.



హాజరైన సిబ్బంది

గొలుగొండలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానికప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్ ఆధ్వర్యంలో బుధవారం గొలుగొండ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ సత్యనారాయణ, హెచ్ఎస్.నాయుడు, ఎంపిహెచ్ఎ శ్రీధర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పందూరు, గొట్టువాడ, చౌడువాడ, కైలాస పట్నం, నీలిగుంట, తదితర గ్రామస్తులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేకు కట్ చేసి పంచారు.



కేక్ కట్ చేస్తున్న అభిమానులు